


"ఋణానుబంధం, ఆత్మీయత, ప్రేమ, అనురాగం అంతా బూటకం. మనుషులు తమ మంచిని చాటుకునేందుకు పులుముకునే పై మెరుగులు" తన సిద్ధాంతాన్ని మరొక సారి నెమరు వేసుకున్నాడు రఘు.

"ఒరేయ్ లేచి రెండు ముద్దలు తిని పోరా!" వంటింట్లోంచి కేక వేసింది రఘు తల్లి. రాంబాయి.

"ఎన్నిసార్లు చెప్పనే, నాకాకల్లేదని? రేప్పరీక్షలు పెట్టుకుని తీరిగ్గా భోం చేస్తూ కూర్చో మంటావా? అదా ఇదా ముఖ్యం?" అన్నాడు విసురుగా విసుక్కుంటూ.

"నాకు నీ ఆరోగ్యం ముఖ్యంరా! ఎన్ని పూటలిలా ఆకలి చంపుకుని చదువుతావు?" అంది వంటింట్లోంచి వస్తూ రాంబాయి.

"ఛీ! ఛీ! ఈ పెద్ద వాళ్ళకిదో జబ్బు. భోజనం దగ్గర కూడ అధికారం చలా యించడమే?" అన్నాడు మరింత విసుగ్గా రఘు.

"అధికారం కాదురా ఆప్యాయత తన బిడ్డ బాధ పడుతూంటె ఏ తల్లి చూస్తూ ఊరుకో గలదు?" అంది నొచ్చుకుంటూ.

"ఆప్యాయత ఇదొక ముసుగు దీనితో ఎటువంటి వాడినయినా క్షణంలో కట్టేయ గలరు." అంటూ చదువులో లీనమయేందుకు ప్రయత్నించాడు.

"నీకేం తెలుసురా? నీకూ పెళ్ళై నలుగురు పిల్లలు కల్గితే, ఆప్యాయత, ఆత్మీయత అర్థమౌతాయి" అంది రాంబాయి.

"పెళ్ళా? అదొకటి. పెళ్ళి, పెళ్ళామంటూ శారీరక సౌఖ్యం కోసం తహ తహలాడి సంసారమనే గుదిబండను తగిలించుకోవడం, దుంప ముక్క కాశపడి ఎలుకబోనులో చిక్కడం రెండూ ఒకటే పిల్లల్ని కని లేని పోని బాధ్యతల్ని, బరువుల్ని నెత్తిన వేసి కొనడం పిచ్చితనం కాదు?"

రాంబాయి చిన్నగా నవ్వి, "పెళ్ళి కేవలం లైంగిక సౌఖ్యం కోసం మెడకు తగిలించుకునే గుదిబండ కాదురా స్త్రీ, పురుషులిరువురూ జీవితాంతం ఒకరి కొకరు చేయూతగా ఉంటూ ఒకరి కష్టాల్నొకరు పంచుకోవాలని చేసుకునే ఒక ఒప్పందం సంతానం బరువనుకోడం తప్పు. వారి లాలనా పాలనా చూస్తూ వారి కోసం పడే కష్టంలో పొందే తృప్తి మరెందులోనూ దొరకదురా. సంసారం సంకటమనుకునే వాడికి నరకంగానూ, సుఖమనుకునే వాడికి స్వర్గంగానూ కనబడుతుంది. ఏది ఎలా ఉన్నా వైవాహికులకు, సంసారులకు లభించే సౌఖ్యం బ్రహ్మచారులకు, సన్యాసులకు లభించదు." అంది రాంబాయి. తన కొడుక్కి ఇంకా ఏవేవో చెప్పాలనిపించినా అంతటితో ముగించింది రాంబాయి.

"నీ విలా ఉపన్యాసాలిస్తే ఇచ్చావు గాని, నన్నుమాత్రం పెళ్ళి చేసుకొమ్మని గొడవ పెట్టకు" అని ముక్తసరిగా, ఆఖరి మాటగా చెప్పేసి పుస్తకంలో తల దూర్చాడు.

"ఏమిటీ నీ వరసేమి అర్థం కావడం లేదు" అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది రాంబాయి.

వంట చేస్తూన్నా ఆవిడ మనసు కొడుకు విషయమే ఆలోచిస్తోంది, అందరి తల్లుల్లాగా తన బిడ్డ ముద్దూ ముచ్చటా కళ్ళారా చూడాలని కోరుకుంది. ఉన్న ఒక్క కొడుకూ పెళ్ళంటే గిట్టని వాడుగా తయారయ్యాడు. తనూ ఆశ్లే ఉండదు కద!

ఇంతలో - "అత్తయ్యా! అత్తయ్యా!" అంటూ సరాసరి వంటింటిలోకి వచ్చేసింది రాధ.

"రామ్మా! రా!" — అలా పీట వాల్చుకుని కూర్చో అంది రాంబాయి,

"ఎదురుగా స్టీలు ప్లేటులో రాత్రి మిగిలిన అన్నమూ, కొద్దిగా ఆవకాయ ఉంది. ఈగలు ముసురుతూంటె రాంబాయి తోలుతోంది.

"ఇది తినెయ్యమ్మ" అంటూ రాధముందుంచింది రాంబాయి.

"అదేమి టత్తయ్యా! బావ ఈ రాత్రి ఉపవాసం చేశాడా?" అంది రాధ.

"అవునే ఎంత పిలిచినా అక్కర్లేదని మొండికేశాడు వాడికిష్టమని వండిన రొయ్య కూరా అదీ ఉదయం పనిమనిషి కివ్వవలసి వచ్చింది. అయినా ఇంకా ఇంత అన్నం మిగిలింది. నువ్వు తినెయ్యి." అంది రాంబాయి.

"అత్తయ్యా! బుద్ధావతారం బావను ఒప్పించి తీసుకువచ్చే భారం నాది సరేనా? - బుద్ధావతార మెచ్చటున్నదో చెప్పుము" అంటూ చుట్టూ పరికించింది రాధ. జ్ఞానాన్వేషణలో నున్న బుద్ధుడిలా ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ విగ్రహంలా నిశ్చలంగా ఉండే రఘుకు రాధ పెట్టిన ముద్దుపేరు "బుద్ధావతారం".

"డాబా మీదున్నాడే" అంది రాంబాయి. రాధ గబగబ మెట్లెక్కుతూ వెళ్ళింది.

"నువ్వా రాధ! ఎప్పుడొచ్చావ్?" అన్నాడు రఘు,

"బావా! ఇపుడే వచ్చితిని" అంటూ రాగం తీసింది రాధ.

"చాలు. చాలు. నీ సంగీతం వింటూ కూర్చునే ఓపిక ఉన్న వాళ్ళెవరూ లేరూ, వచ్చినపని చెప్పు" అన్నాడు రఘు.

"ఏం నాగొంతు బాగా లేదా?" అంది నవ్వుతూ రాధ.

"బాగాలేకేం! ఏం చక్కా డబ్బా వాయించినట్టుంది"

"పో బావ. నీకు నేనంటే ఇష్టంలేదు!" అంటూ చిన్న బుచ్చుకుంది రాధ.

"నేనంటే నీకిష్టమా?" అనుమానంగా అడిగాడు. రాధ సిగ్గుపడింది. "చెప్ప

మంటావా ?" అంది.

"ఊం. చెప్పు"

నిన్ను ప్రేమిస్తున్నాను బావ!" తెగించి చెప్పేసింది రాధ బిడియపడుతూనే.

రఘు పెద్దగా నవ్వాలనుకుని చిన్నగా నవ్వి, "ఎంత అమాయకురాలివి రాధ" అన్నాడు.

"ఏం?" అంది రాధ సంశయంగ

"నాకీ ప్రేమలూ, అవీ గిట్టవు అసలు పెళ్ళంటేనే నా కసహ్యం."

....... రాధకు నోట మాటరాలేదు.

"మనిషిని కట్టిపడేసి రెక్కలులేని పక్షిని చేస్తాయి ఈ పెళ్ళిళ్ళు. సరదాగా స్వేచ్ఛా విహంగంలా విహరించే మగవాడి జీవితంలో ప్రవేశిస్తుంది శనిలా ఒక ఆడది. పరాయి ఆడదానితో మాట్లాడకూడదు, సినిమాలకు, షికార్లకు వెళ్ళకూడదు.కీచులాటలు,అలకలు, పుట్టింటికి ప్రయాణాలు అక్కణ్ణుంచి భర్త తన సరదాలన్నీ తగ్గించుకోవాలి. తరువాత సంతానం. తిండి, బట్టలు,పలకలు,పుస్తకాలు రోగాలు, మందులు-అప్పులు. అక్కడికి మగవాడి సరదాలకి ఆనకట్ట వెలుస్తుంది. సిగరెట్లు, సినీమాలు కూడదు. మంచి మంచి బట్టలకు మొహం వాచిపోతుంది. వేధించడాలూ, కోపాలూ, అసహ్యించుకోడాలూ. చిదరింపులూ, విసుక్కోడాలూ- ఏడుపులూ- అబ్బ! తలచుకుంటేనే కడుపులో దేవినట్టౌతోంది. అదీ ఒక జీవితమేనా ?"

తనింతవరకు బావను బుద్ధావతారమనిపించేది. ఇపుడు జ్ఞానోదయమైన బుద్ధుడిలా ఏవేవో చెబుతున్నాడు. కొంపతీసి బైరాగులలో ... .... ....

అదే అడిగింది రాధ.

"ఛ! ఛ! సంసారమంటే ఎంత అసహ్యమో వైరాగ్యం అంటె అంతకన్నా అసహ్యం బైరాగులలో, సన్యాసులలో ఎందరు నిజమైన వాళ్ళున్నారు ?" అన్నాడు రఘు.

అదీకాక ఇదీకాక మరేమౌతాడు ?

"రాధ! నా మనసులోని మాట చెప్పనా? నాకు ఎట్టి బాధ్యతలూ బరువులూ లేని ఆకాశంలో విహరించే పక్షిలాంటి స్వేచ్ఛా జీవితం కావాలని ఉంది. అందుకే నేను పెళ్ళి చేసుకో దలచలేదు పైగా ప్రేమ, పిచ్చి వీటి మీద నాకు నమ్మకం లేదు."

రాధకు భోరున ఏడ్వాలని పించింది.తను రఘును ప్రేమించింది. దేన్ని చూచి ? ఆ రింగుల జుట్టును చూచా ? ఎర్రని రబ్బరు బొమ్మలాంటి ఆరడుగుల విగ్రహాన్ని చూచా ఏమో ! తనకే తెలియదు. "బావ" అనుకున్న క్షణంలో అతని యెడల పరిపరి విధాల ఆలోచించుకుని తను అతనికి అంకితమైపోవాలని పిస్తుంది తనకి. బావలో ఇటువంటి భావాలను తను ఎప్పుడూ చదువ లేక పోయింది.

"ఏమే రాధ ! వాణ్ణి తీసుకు వస్తానని వెళ్ళి నువ్వూ అక్కడె బైటాయించావు ? అంటూ రాంబాయి పైకి ఎక్క వచ్చింది. రాధ అక్కడి గంభీర వాతావరణాన్ని మార్చేస్తూ చిలిపిగా రఘు చేయిపట్టుకుని, "రా బావా ఇవాళనువ్వు నాతో కలిసి భోం చేయాలి" అంటూ కొంత నటిస్తూ రఘును ఈడ్చుకు వచ్చింది.

* * *

అమ్మ పోయింది. స్వర్గంలో ఉన్న నాన్నను చూచేందుకు వెళ్ళిపోయింది.

రఘు విధిగా అందవలసిన వారందరికి ఆ వార్త అందేట్టు చేశాడు. రా దగిన వాళ్ళలో రాగల్గిన వాళ్ళు వచ్చారు.

మరీ దగ్గరి వాళ్లు అంటే రాంబాయి తోబుట్టువులు, వాళ్ళ బిడ్డలు, తదితరులు భోరుమని ఏడిస్తే, కొంచెం దగ్గరి వాళ్ళు అయ్యో పాపమంటూ ఉస్సురని కంటతడి పెట్టారు. ఎన్నో వరుసలు కలిపితేగాని బంధుత్వం కలవనివాళ్ళు అయ్యో పాపమని పెదవి విరచి ఊరుకున్నారు. తన తల్లి కోసం ఇందరు మనస్ఫూర్తిగా కాకపోయినా పైకయినా ఏడుస్తున్నపుడు కొడుకైన తను ఏడవకపోడం బావుండదని ఏడుద్దామనుకున్నా ఏడుపు రాలేదు రఘుకి.

బంధువుల సాయంతో రఘు తల్లి దేహానికి దహన సంస్కారాదులు చేశాడు.

* * *

ఆకలి !

"అమ్మా ! అన్నం వడ్డించు !" అంటూ వంటింటి వైపు చూచాడు రఘు.

జవాబు లేదు. జవాబిచ్చేవాళ్ళిపుడు ఆ గదిలో లేరు.

అన్నం పెట్టమని తను స్వయంగ అడిగిన సందర్భాలు చాల అరుదు. తను అడక్కుండానె అవసరాలన్నీ తీర్చేది అమ్మ. "అన్నం తిందువు రారా" అని అమ్మ ఎంతగా పిలిచేది తనను. తను ఆకలేదని గొడవ చెయ్యొద్దనీ కసిరేవాడు. అయినా అమ్మ ఊరుకొనేదికాదు. ఆరోగ్యం చెడుతుందంటూ బలవంతాన అన్నం తినిపించేది — ఇపుడు తనే అన్నం పెట్టమని చనిపోయిన తల్లిని అడుగుతున్నాడు — రఘు చిన్నగా నవ్వుకుని బాధగా లేచి వంట గదిలోనికి నడిచాడు.

స్టౌ ! అల్మైరాలో ప్లేటులూ, గరిటెలూ ఒక ప్రక్క తెల్లగ తోమిన స్టీలు గిన్నెలు కొద్దిగా దుమ్ము కొట్టుకుని ఉన్నాయి — పోపు సామాన్ల డబ్బాలు — నేలంతా దుమ్ముతో అసహ్యంగ ఉంది.

రఘు చీపురుకట్ట అందుకుని ఊడ్చేందుకు సిద్ధమయాడు. "నీకేం ఖర్మరా మగ మహారాజువి. నాకు చెబితే నే నూడవనూ ?" అంటూ చేతిలోని చీపురిని లాగుకునే అమ్మ

## మైల పేట

వుందర్రా మైల పేటా
ఆ వూరు సివర
కాష్టాలు వున్నసోటా ! ॥వుం॥

1. ఇల్లుమీద - రెల్లి గడ్డి
ఎగిరిపోయి - ఎక్కిపోయి
పచ్చిమట్టి - గోడలన్ని
పగిలిపోయి - పిగిలిపోయి
తడక తలుపు - బొత్తల్లో
కుక్కలు, పిల్లులు దూరి
కుండలు, దాకల దొంతులు
తిరగేసిన - తీరవగా ! ॥వుం॥

2. ఆ గుడిసెల - గడపల్లో
ముసిలోలూ - ముడగోలూ
కుక్కిమంచాల మిద
'కోడి కునుకు' - కునకాలని
గొర్రిపొట్టు - సీరినట్టు
గుడ్డ గుడ్డ గెంటులేసి
కప్పుకోగ - కాలు తగిలి
బర్రుమనే - బతుకులతో ॥వుం॥

3. వూరులోని, మురికి నీరు
ఆ, ఈదికి సేరుకోని
కుళ్ళి, కుళ్ళి వాసనేసి
ఇల్లన్నీ కంపుకొట్టి
సిన్నోలుకు - పెద్దోలుకు
పుల్లూ, బూసులు పుట్టీ
ఈగల, దోమల కొట్లకు
ఇసురుకొనీ, ఉసురుమనీ! ॥వుం॥

పాలు తాగె - సంటోల్ని
ఇంటిలోను - యిడిసిపెట్టి
తల్లీ, దండ్రీ - కలిసీ
కూలి పనుల కెళ్ళి పోతె !
పాలూ, నీరూ, నేకా
కట్టుకోను గుడ్డనేక
నిద్దరలో సచ్చిపోయె -
దిక్కులేని పిల్లలకూ ! ॥వుం॥

పొద్దుపోతె - గుడిసెల్లో
దీపానికి, దిక్కునేక
కష్టపడీ - రాగానే
కడుపుకు - గెంజైన నేక
గిన్నిపట్టి - ఇంటింటికి
'మాదాకవలం' తల్లని,
ఎల్లగొట్టె పేదరికం -
పంచల్లో కూకోని - ॥వుం॥

— చిన్నారావు


గుర్తుకు వచ్చి చిన్నగా నవ్వుకున్నాడు.
రాధ వచ్చింది.
"ఇటివ్వు బావ! నేను ఊడుస్తాను" అంటూ చీపురు తీసుకుంది.
రాధ ఎప్పటిలా హుషారుగా, కవ్విస్తూ! నవ్వుతూ, నవ్విస్తూలేదు. బహుశ రాంబాయి పోయిన విచారమేమో.
రఘు మాట్లాడలేదు చీపురును రాధకిచ్చి హాలులోనికి వచ్చేశాడు. కుర్చీలో కూర్చుని ఆలోచనల్లో మునిగి పోయాడు.
వంట పూర్తిచేసి భోజనానికి పిలిచింది రాధ. రఘు కాళ్ళు చేతులు కడుక్కొని వెళ్ళాడు.
అన్నం వడ్డించి, చారు వేస్తూ అంది రాధ. "రాంబా యత్తయ్య ఎంతో మంచిది కదు బావ!" అని రఘు మాట్లాడలేదు.
"నీకు బాధగ లేదా బావ!" అంది రఘు కళ్ళలోకి చూస్తూ.
కష్టమైనా సుఖమైనా చలించదు బావ. అందుకే బావను బుద్ధావతార మంటుంది తను.
రఘు తల వంచుకున్నాడు .. తనకూ ఎన్నడూలేంది అమ్మ లేకపోవడంతో ఒక విధమైన బాధ కలుగుతోంది. అందరిలా కన్నీరు కార్చాలని పిస్తుందప్పుడపుడు. రాధ అన్నట్టు తను కూడ బాధ పడుతున్నాడు.
రఘు వహించిన మౌనం చూచి రాధ మరేమి మాట్లాడలేదు. రఘు భోజనం చేసిన తరువాత అంతా సర్దేసి. "రాత్రికి అన్నమూ చారూ ఉన్నాయి" అని చెప్పి వెళ్ళిపోయింది.
రేపు ఎరినామున్న పరీక్ష పుస్తకంలో కలిసి పోవాలని ఎంత ప్రయత్నించినా రఘు మెదడు అదుపులోనికి రావటంలేదు,
తనెందుకిలా ఫీలౌతున్నాడీనాడు? అమ్మ పోయిందెలాగూ రాదని తనకు తెలిసినా మరి ఎందుకు బాధ పడతాడు? దీన్నే బాంధవ్య మంటారా?

* * *

రాధ రోజూ వచ్చి వంటచేసి పోతోంది. తన కోసం ఎందుకు కష్టపడుతోంది .. తన మీద ఆశలు పెంచుకుంటోంది కాబోలు.

ఒక రోజు రఘు తనమీద ఆశలుంచుకుని పెళ్ళి చేసుకోవద్దని. తను రాధను కాదుగద మరెవర్నీ పెళ్ళిచేసుకోదలచుకో లేదని చెప్పేశాడు. రాధ బాధపడినా ప్రతి రోజూ వచ్చేది. ఇల్లు వాకిలి ఊడ్చి వంటచేసి వెళ్ళిపోయేది. రఘు తన కోసం రాధ కష్ట పడ్డం చూచి సహించలేక పోయేవాడు.
ఒకరోజు రాధను రావద్దని గట్టిగా చెప్పే శాడు. రాధ బాధపడింది కాబోలు రావడం మానేసింది.
ఆ రోజు ఆఖరి పరీక్ష వ్రాసి ఇంటిదారి పట్టాడు. ఒళ్ళంతా నీరసంగా ఉంది. తల తిరుగుతున్నట్టనిపించింది. నరాలు పట్టు తప్పుతున్నాయి. సైకిల్ బాలెన్సు తప్పి పడ బోయింది. అతికష్టంమీద ఇల్లు చేరుకుని తాళం తీస్తూన్న రఘు గుమ్మంలోనే వాంతి చేసుకున్నాడు.
ఆ రాత్రి పడుకున్న వాడు మరునాడు ఉదయం పదిన్నర వరకు అలాగే పడి ఉన్నాడు. లేచి వంట చేద్దామనుకున్నాడు. కాని కదలడమే అసాధ్యమనిపించింది. ఒళ్ళంతా సెగలు గ్రక్కుతోంది. అలాగే పడుకున్నాడు నిండా కప్పుకుని.
రాధ వచ్చింది.
"అదేమిటి బావ! ఇంతటి స్థితిలో కూడ నాకు కబురు చేయలేదు? నేనంటూ ఒక దాన్నున్నానని. సర్వదా నీ శ్రేయస్సు కోరుతూంటానని మరచి పోయావా?" అంది.
"నేనెవరి మీదా ఆధారపడటం నాకిష్టం లేదు" అన్నాడు రఘు.
"నాకు తెలుసు బావ నువు ప్రతిచిన్న విషయానికీ చలించవని" అంది రాధ గర్వంగా. "లే స్నానం చేద్దువు!"
రఘు మారు మాట్లాడకుండ లేచి నిల బడ్డాడు. తను రాధకు దూర మవాలనుకున్న కొద్దీ రాధ తనకు దగ్గరవుతోంది.

అకు పచ్చని సముద్రం లాంటి పైరు పొలాల మధ్య దారం దారుల్లా కొండలు [illegible] ఉండి. బస్సు ఆగింది. రాధ బస్సు దిగింది.
రాధ రోజూ అదే టైంకి వచ్చేది సరిగా. కాని ఈ రోజు ఇంకా రాలేదు. రఘు బెడ్ మీదనే ప్రక్కకు ఒరిగి కిటికీ గుండా దూరాన కనపడే తివాసీల్లాంటి ఆ పచ్చని పైర్లను చూస్తున్నాడు ఒక పొలంలో వంగి కలుపు తీస్తూన్న పల్లె పడుచును చూశాడు. రాధ రూపం రఘు కళ్ళముందు మెదిలింది. సుంద్రమైన ముఖం, ముద్దొచ్చే ముక్కు, విశాలమైన కళ్ళు గులాబీ రేకుల్లాంటి ఎర్రని పెదవులు, మోకాలంత పొడవైన జడ, అందమైన అంగసౌష్టవం, పక్షాల భారాన్ని మోయలేక వంగే నన్నని నడుము దేవ కన్యలా ఎంత బాగుంటుంది రాధ.
ఏదో చప్పుడవడంతో అటు తిరిగి చూచాడు రఘు.
రాధ కాదు!
నర్సు మడమ చెప్పులు టక్కు టక్కు మనిపిస్తూ వెళ్ళిపోతోంది. అసహాసంగా అటు ఇటు పొర్లాడు రఘు.
తను రాధకోసం ఎదురు చూస్తున్నాడు. రాధ తనకోసం రోజూ వస్తోంది, రావాలి. ఎందుకు రావాలి? తనకామె చేసే సేవలు మరదలు. తన సుఖంకోసం తాపత్రయ పడవలసిన అవసరం రాధకే ముంది?
అమ్మ ఉన్నట్టయితే తనకోసం రోజూ వస్తూండేది కాబోలు. కాని ఇపు డమ్మలేదు. ఉన్నన్నాళ్ళు ఆమె ఆప్యాయతను అర్థం చేసికొనలేక పోయాడు తను.
రాధ ఇంకా రాలేదు!
గేటువైపు ముఖం పెట్టి ప్రక్కకు ఒత్తిగిలి పడుకుని రాధ రాకకోసం ఎదురు చూస్తున్నాడు రఘు. తనకోసం ఎదురు చూస్తూ రాత్రి పదిన్నర వరకు మేల్కొనే అమ్మ నుద్దేశించి, "నన్నె దయ్యమైనా మింగేస్తుందనుకున్నావా? రాకుండ ఏమైపోతాను?" అంటూ తను విసుక్కొన్న సంఘటనలు జ్ఞాపకంవచ్చి తనలో తాను నవ్వుకున్నాడు.
"మందు వేసుకున్నావా?" అంది నర్సు.
"లేదండీ" అన్నాడు రఘు. రోజూ ఆ వేళకు వచ్చి మందు త్రాగించే రాధ ఇంకా రాలేదు మరి.
"ఎలీవాడివెనే! డాక్టరుకి తెలిస్తే చివాట్లు తినవలసింది నేను. నువ్వేమో వేళకు మందు తీసుకోవు." అంటూ మందు అందించింది నోటికి.
మందు చేదు విషం! తను రోజూ త్రాగేది ఆ మందే. కాని రోజూ అదెంతో చేదు అనేది తెలిసేదికాదు. కొందరి చేతులు అటు వంటివి అద్దన్న కొద్దీ బతిమిలాడుతూ లాలిస్తూ బుజ్జగిస్తూ రాధ అదే మందు త్రాగిస్తూంటె మరింత త్రాగాలని పిస్తుంది తనకు.
రాధ వచ్చింది.
"బస్సు ఇంజను మొండికేయడంతో బస్సు ఆలస్యంగా వచ్చింది. – అన్నట్టు మందు తిన్నావా? నేను లేనుకదాని త్రాగడం మానేశావా?" అంది.
"నువ్వు లేకున్నా ఉందిగా ఒక నర్సు మహాతల్లి! గ్లాసులో సహా మందు గొంతులో కుక్కి వెళ్ళింది" అన్నాడు

దీర్ఘ రోగులకు తమసిద్ధ వైద్యం

వరిబీజము (బుడ్డ)బిజు అచ్చటినరాల బలహీన తచేలింగము చిన్నదై అవసరకాలంలో అసం తృప్తి ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగా సంప్రదించండి.
శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర
టి. బి. రోడ్, ఫోన్: 601, తెనాలి.
బ్రాంచి: 8-డి. శివాజీ స్ట్రీట్, మద్రాసు-17

SUVARNA

## వైద్య సలహాలు

ప్ర : బి. ఎ. జె. వి. ప్రసాదరావు, విశాఖపట్నం.

(ఎ) నాశరీరంపై శోభి మచ్చలు వచ్చుచున్నవి. అవి వస్తూన్నాయి, పోతూన్నాయి. డాక్టరు దగ్గర ట్రీట్ మెంట్ చేయించాను. కాని పూర్తిగా తగ్గలేదు.

జ : ఆ మచ్చలు, "ఫంగస్" వల్ల అయి ఉంటూంది. దీర్ఘకాలం మందులు వాడాలి.

ప్ర : బి. ఏ. జె. వి. ప్రసాదరావు, విశాఖపట్నం. (బి) శీతాకాలంలో నాకు కాళ్ళు పగులు చున్నవి. అవి పగలకుండా వుండాలంటే ? అరికాళ్ళకు, అరిచేతులకు చెమట పడుతుంది.

జ : అవి శీతాకాలంలో జరిగేవి. కాళ్ళకు మేజోళ్ళు తొడిగి చూడండి.

చెమట పట్టటం వ్యక్తిగత ప్రత్యేకత. దానికి ఏ మందులు లేవు.

ప్ర : (ఎ) సి. రాజ్యలక్ష్మి, అనంతపూర్.

నా చిగుళ్ళ నుండి రక్తం, చీముకారుతున్నది. సి. విటమున్ మాత్రలు వాడాను. Spiroction Ointment వాడాను తగ్గుటలేదు.

జ : వైటమిన్ 'సి', సిలిన్ ఎక్కువ కాలం వాడండి.

చిగుళ్ళక్రింద, 'పొకెట్స్' లాగా పెద్దవై చీము చేరుతూంది. దంతవైద్యులు, వీటని చివ్వుతారు. అప్పుడు చీము తగ్గుతూంది.

'ఫారెన్స్' టూత్ పేస్టు వాడి చూడండి.

(బి) ప్రతిదినం రాత్రివేళ వేకువజామున ఉమ్మి వేయవలసి వచ్చుచున్నది. నిద్రాసమయంలో ఉమ్మి వచ్చుట వలన ఎంతో అసౌకర్యంగా వున్నది.

జ : వేకువజామున మెలుకువ రాగానే ముఖం కడుక్కొని ఏమైనా తినండి. సరిపోతూంది.

రాత్రుళ్ళు ఉమ్మి వస్తుందంటం, అది మీ అలవాటు. మనలో చాలా మందికి వున్నది. లాలాజలం ఎంతో అవసరమైంది. చీటికీ, మాటికి ఉమియటం మన జాతిలో ఒక దుర అలవాటు, ఒక జాఢ్యంగా తయారయింది. ఆ లాలాజలం విలువ తెలిసినవారు, అలా ఉమ్మియరు. మీరా అలవాటును, కంట్రోల్ చేయటమే.

— జొన్నలగడ్డ వీరాస్వామి

---

నవ్వుతూ.

"అంతే బావ ! లోకంలో అందరికీ ప్రతివాడిమీదా ప్రేమ, జాలి, వాత్సల్యం ఉండవు అందరూ అత్తయ్యలా నిన్ను లాలించరు. తల్లికి కొడుకు మీద ఉన్న ప్రేమ పరాయి వాళ్ళమీద ఉండదు. అది సహజం. నర్సులకు రోగులసేవ విధి ఔతుంది. కాని అది వారికి ఇష్టం కావచ్చును, కాక పోవచ్చునూ కూడ కాని మన తల్లి దండ్రులు కాని, ప్రేమ చూపే మరే వ్యక్తి అయినా నీ నుంచి ప్రతిఫలం కోరకుండానె నీకు సేవచేసే బాధ్యత వహిస్తారు – ఊఁ ఈ సొదంతా ఎందుకులే. లే అన్నం తిందువు." అంది రాధ.

"నా కాకల్లేదు." అన్నాడు రఘు. అది తన కలవాటై పోయింది.

"నీకు ఆకల్లేకపోవడం అలవాటేగాని మాట్లాడకలే!" చేయి ఊతగా ఇచ్చి కూర్చొబెట్టింది రాధ రఘును.

తను వద్దన్నకొద్దీ రాధ తినిపిస్తూంటే ఏవో మధురానుభూతులు పొందసాగాడు. జీవితాంతం వరకూ అలా రాధతో గడిపి వేయాలనిపించేది.

రాధ కురిపించిన ప్రేమామృతమే అతనికి సగం బలాన్నిచ్చి క్రమేణ కోలుకునేట్టు చేసింది.

హాస్పిటలు నుంచి డిశ్చార్జ్ చేశారు రఘును.

హాలులో సోఫాలో కూర్చుని ఉన్నాడు రఘు. ఎదురుగా రాధ సూట్ కేసు చేతపట్టుకుని నిలుచుని ఉంది తలవంచుకుని.

రాధ తనకిన్నాళ్ళు చేసిన సేవ డేన్నాశించి ?

"నీవు సంపూర్ణారోగ్యవంతుడివయ్యావు. అంతకన్నా వేరే ప్రతిఫలం ఏం కావాలి నాకు?" అంది రాధ.

"అవును. ప్రేమ, అనురాగం, ఆప్యాయత-వీటికి అర్థం తెలియని తనలో చైతన్యం కల్గించింది రాధ. తనమానసికఅనారోగ్యాన్ని దూరంచేసింది రాధ."

రాధ వెళ్ళిపోతానంటోంది. వెళ్ళమనాలో ఉండమనాలో తోచడంలేదు రఘుకు. రాధ నాలుగు క్షణాలు రఘు కళ్ళలోకి చూచి "వెళ్ళిన్ చెపుయిండలటూ" వెళ్ళొస్తానని" రెండడుగులు వేసి వెనక్కి తిరిగి చూచి, "వస్తానుబావ!" అని మళ్ళీ అంది.

రాధకు వెళ్ళిపోవాలని లేదని ఆ ముఖ కవళికలు, ఆమె ప్రవర్తన చెబుతున్నాయి. మనసు నిగ్రహించుకుని చక చక వెళ్ళి పోతోంది రాధ.

రాధ వెళ్ళిపోతోంది!

సహించలేక పోయాడు రఘు. తనదాక వస్తే గాని అర్థం కాదన్నట్టు రఘు అప్పుడప్పుడె ఏవేవో క్రొత్త క్రొత్త అనుభూతులను పొందసాగాడు.

"రాధ!" గొంతు పెగల్చుకొని పిలిచాడు రఘు.

రాధ ఆగింది. రఘు ఆమె దగ్గరకు నడిచాడు.

"వెళ్ళిపోతున్నావా రాధ?" రఘుగొంతు బొంగురుపోయింది.

"రాధ తలవంచుకుని నిశ్శబ్దంగా నుంచుంది.

"చెప్పు రాధ ! నువ్వు నన్ను ఒంటరి వాణ్ణి చేసి వెళ్ళిపోతావా ?"

రాధ కళ్ళు తుడుచుకుంది. తను తుడుచుకున్నవి ఆనంద బాష్పాలా. కన్నీరా ?

"నేను పెళ్ళి కావలసిన దాన్ని. నువ్వు బ్రహ్మచారివి. నే నెలా ఉండగలను బావ?" అంది రాధ.

"లేదు రాధ, నువ్వు వెళ్ళడానికి వీల్లేదు"- అన్నాడు రఘు రాధ చేయి పట్టుకుంటూ.

"బావ ! పరాయి మగవాడి ఇంట్లో పరాయి ఆడపిల్ల ఉండటం చూచి ఈ లోకం వేసే అబాండాలు ఎటువంటివో నీకు తెలియంది కాదు" అంది రాధ.

"కాని, రాధ ! నాలో చైతన్యం కల్గించిన నీ సాహచర్యం నాకు జీవితాంతం కావాలి."

"కాని ఆడది భర్తకి అంకిత మౌతుంది బావ. ఇంకొకరి జీవితం పంచుకోలేను" అంది రాధ.

"అందుకే నిన్ను పెండ్లాడ దలిచాను" అన్నాడు రఘు, తన చెంపల మీదుగా కారిన కన్నీటి బొట్టులను చెరిపివేస్తూ.

"బా...." రాధ నోట మాట రాలేదు. చేతిలోని సూట్ కేసు జారి పోయింది. అమాంతం రఘు హృదయంపై వాలి పోయింది.